క్లుప్తంగా

విద్యార్థులందరికీ 'జగనన్న విద్యా కానుక'



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న విజయభాస్కర్

టెక్కలి: రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్లు అందజేయాలని రాష్ట్ర అకడమిక్ మానిటరింగ్ అధికారి బి.విజయభాస్కర్ అన్నారు. టెక్కలి బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్‌ను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో మొత్తం పాఠశాలలు, విద్యార్థుల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో విద్యా కానుక కిట్లను స్టాక్ పాయింట్ నుంచి సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. సంబంధిత అధికారులు ఎస్.హరికృష్ణ, డి.నాగభూషణరావు ఉన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

మందస: ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు అన్నారు. మూలిపాడు, శ్రీనివాసపురం గ్రామాల్లో పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి పనులతో వలసలను నివారించగలమన్నారు. కనీస వేతనం రూ.250 గిట్టుబాటయ్యేలా వేతనదారులు పనులు చేయాలన్నారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి, చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు, ఉపసర్పంచ్ రామచంద్రచౌదరి, పంచాయతీ కార్యదర్శి బొంతు రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్ట భీమారావు, జి.తులసీరావు, దట్టి కోదండరావు, చక్రపాణి, ఫీల్డ్ అసిస్టెంట్ తెలుకల మురళీ, టి.జగన్మోహిని, శకుంతల, కళావతి పాల్గొన్నారు.

క్రీడాకారిణికి సత్కారం



కిరణ్‌కుమారిని సన్మానిస్తున్న యశోద

సోంపేట: మామిడిపల్లి గ్రామానికి చెందిన ఫ్లోర్ కర్లింగ్ క్రీడాకారిణి లండ కిరణ్‌కుమారి ఇటీవల నెల్లూరులో నిర్వహించిన పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. దీంతో పలాసపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో కిరణ్‌కుమారిని జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద దుశ్శాలువతో సన్మానించారు. జాతీయ స్థాయిలో రాణించి మండలానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సర్పంచ్ తడక జోగారావు ఉన్నారు.

యువత రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

వజ్రపుకొత్తూరు రూరల్: ఆపదలో ఉన్నవారికి యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. డోకులపాడులో ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రాణదాత వారి సౌజన్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రక్తదానంపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. రక్తదానంపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరం అన్నారు. 21 మంది యువకులు రక్తదానం చేయగా.. వీరికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వడ్డి కరుణకర్, కొయిరి ఢిల్లేశ్వరరావు, ప్రాణదాత, హెల్పింగ్ సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు మోహన్‌రావు, గణపతి, రుషి, రంజిత్, చిరంజీవి, మాధవరావు, సింహాచలం, క్రాంతి పాల్గొన్నారు.

ఎనర్జీ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం



వాసు కుటుంబానికి సాయం అందజేస్తున్న దృశ్యం

కవిటి: పెద్దకర్రివానిపాలెంలో శనివారం విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన బెజ్జిపుట్టుగ సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్ శివంగి వాసు కుటుంబానికి నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు లక్ష్మణరావు రూ. పది వేలు విరాళం ప్రకటించారు. మండల జర్నలిస్టుల సంఘం కార్యదర్శి లొట్ల దీనబంధు ద్వారా ఈ మొత్తాన్ని గ్రామస్తుల సమక్షంలో బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. సచివాలయ ఉద్యోగులసంఘం డివిజన్ అధ్యక్షుడు పొల్లాయి అశోక్ పాల్గొన్నారు.

ఇంటింటా ఆహ్వానం

మదినిండా ఆనందం

జగనన్నే మా భవిష్యత్తు...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఊరూరా ఉత్సాహంగా జరుగుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు లబ్ధిదారుల అభిప్రాయ సేకరణ కోసం వెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఇంటింటా ఘనస్వాగతం లభిస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందుకుంటున్న లబ్ధిదారులు తమ సంతోషాన్ని మదినిండా వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం నిరంతరం పరితపిస్తున్న జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నారు. 82960 82960 నంబర్‌కు స్వచ్ఛందంగా మిస్డుకాల్ ఇచ్చి ప్రభుత్వానికి మద్దతు పలుకుతున్నారు. అలాగే మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఇంటి గోడపై..సెల్‌ఫోన్‌పై అతికించేందుకు అనుమతిస్తున్నారు.



కోటబొమ్మాళి: గుంజిలోవలో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు



కోటబొమ్మాళి: నిమ్మాడలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆలిండియా శ్రీశైన సంఘం కార్యదర్శి తోట మధవరావు, నిమ్మాడ ఉప సర్పంచ్ తోట ఆదిలక్ష్మి



సోంపేట: పలాసపురంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, సర్పంచ్ జోగారావు



టెక్కలి: గూడేం గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, గృహసారథులు



మందస: కొత్తపల్లిలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వజ్రపుకొత్తూరు: అమలపాడులో జగనన్నే మా భవిష్యత్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు తదితరులు



వజ్రపుకొత్తూరు: అనంతగిరిలో గోడకు స్టిక్కర్ అతికిస్తున్న నాయకులు ఉదయ్‌కుమార్, శాంతారావు



సంతబొమ్మాళి: ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు తదితరులు



కంచిలి: కొల్లూరులో మిస్డ్‌కాల్ చేయిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి



కంచిలి: జెన్నాగాయి గ్రామంలో వివరాలు సేకరిస్తున్న ప్రజాప్రతినిధులు



ఇచ్ఛాపురం: ఇంటి గోడకు స్టిక్కర్ అతికిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



కవిటి: బెలగాంలో కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



నందిగాం: లఖిదాసుపురంలో మహిళలతో కలిసి కార్యక్రమం నిర్వహిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



ఇచ్ఛాపురం రూరల్: 'జగనన్నే మా భవిష్యత్తు' కరపత్రాలు ప్రదర్శిస్తున్న ఎంపీపీ బోర పుష్ప తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: ఈదురపురంలో స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న నాయకులు



కవిటి-2 సచివాలయం పరిధిలో పూడి లక్ష్మణరావు, పాండవ శేఖర్ తదితరులు ప్రచారం



కోటబొమ్మాళి: జియ్యన్నపేటలో జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడ బాడాన మురళీధర్, గృహసారథులు

ఆత్మాభిమానం కోసమే సంక్షేమ పథకాలు

● మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



కాశీబుగ్గలో ఓ ఇంటివద్ద కూర్చొని మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: పేదలందరూ ఆత్మాభిమానంతో జీవించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 18, 19, 20 వార్డుల్లో ఆదివారం నిర్వహించిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకూ వారి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పిల్లల చదువుల కోసం తల్లుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తే చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ అప్పులపాలు అయిపోతోందని అన్నారన్నారు. ఏపీకి నిధులు ఇవ్వొద్దని ప్రధానమంత్రి మోదీకి సైతం లేఖ రాశారని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు మాటమార్చి తాము అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను మరింత పెంచేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం జగన్ పేరు చెబితే ఎన్నో సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయని.. అయితే చంద్రబాబు పేరు చెబితే చెప్పుకోవడానికి ఒక్క పథకం కూడా గుర్తుకు రాదన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. పక్కా రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం ఉద్దేశాన్ని స్థానికులకు వివరించారు. కార్యక్రమంలో 19వవార్డు కౌన్సిలర్ శిష్టు బృందావతి, పట్టణ స్పోక్స్‌పర్సన్ శిష్టు గోపి, పట్టణ పార్టీ అధ్యక్షుడు సనపల సింహాచలం, సచివాలయం కన్వీనర్ బడగల బల్లయ్య, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్‌కుమార్, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, యూత్ కన్వీనర్లు, వార్డు ప్రెసిడెంట్లు, ఇన్‌చార్జిలు, బూత్, శక్తి, సోషల్ మీడియా కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

కొండమ్మతల్లి ఆటో యూనియన్ ఏర్పాటు



నూతన కార్యవర్గంతో శిష్టు గోపి, బడగల బల్లయ్య

కాశీబుగ్గ: కొండమ్మతల్లి ఆటో యూనియన్ ఆదివారం ఏర్పాటైంది. గౌరవ అధ్యక్షులుగా 19వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్, పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి, అధ్యక్షులుగా దుమ్ము రాజు, కార్యదర్శిగా కొనారి ఆది, ఉపాధ్యక్షులుగా బందాపు షణ్ముఖరావు, క్యాషియర్లుగా ఉప్పాడ వెంకటరమణ, ద్రోణ బేహేరా, ఉప కార్యదర్శిగా బొంపల్లి సందీప్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో డ్రైవర్ల శ్రేయస్సు కోసం సంఘం సభ్యుల ఆమోదంతో పలుతీర్మానాలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ సచివాలయాల కన్వీనర్ బడగల బల్లయ్య, బగాది సింహాచలం, తోట సిమ్మయ్య, మార్పు చిన్న పాల్గొన్నారు.

యువజన సంఘ అధ్యక్షుడిగా విజయ్



విజయ్‌ను సత్కరిస్తున్న వాణిజ్య విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ కన్యకా పరమేశ్వరి వైశ్యసంఘ యువజన విభాగం అధ్యక్షుడిగా కోట్ని విజయ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైశ్యసంఘం అనుబంధ సంఘమైన శ్రీవాసవీ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్నటువంటి ఆయన సేవలను మెచ్చి పదవిని అందించారు. ఆదివారం వైశ్య సంఘ పెద్దల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షులుగా కొంచాడ వినయ్, తంగుడు ప్రకాష్, సెక్రటరీగా మల్లా షణ్ముఖ, జాయింట్ సెక్రటరీగా సిందిరి నరేష్, ట్రెజరర్‌గా వడ్డీ వెంకీ, జాయింట్ ట్రెజరర్‌గా కొత్త కోట రాజుతో పాటు 50 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా వ్యాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్, పూర్వ అధ్యక్షులు కోట్ని రమేష్, తంగుడు హరి, జామి నాని, తాళాసు రాజ్‌కుమార్, కోరాడ రాజు, వైశ్యరాజు మోహన్‌రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నర్తుకు సన్మానం



ఎమ్మెల్సీ రామారావును అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కవిటి: ఎమ్మెల్సీ నర్తు రామారావును ఆర్.బెలగాం పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు ఆదివారం సత్కరించారు. మద్దిలి ఈశ్వరరావు, ధూపాన నేతాజీ, దాసు, తుంబయ్య, గిరి తదితరులు రామారావును దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపిక అందించారు. అంతకుముందు రామారావును ఇచ్ఛాపురం మండలానికి చెందిన ఉపాధ్యాయులు బాగా మోహనరావు, ఆర్.గోపాలరెడ్డి తదితరులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా ఈస్టర్



కాశీబుగ్గ క్రైస్తవ శ్మశానవాటికలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

కాశీబుగ్గ: మరణానంతరం జీవం ఉందని.. ఆ జీవానికి ఏసుక్రీస్తే మార్గమని క్రైస్తవ మతపెద్ద జి.ఎం.ఎస్.అనిల్‌రాజు అన్నారు. కాశీబుగ్గ క్రైస్తవ శ్మశానవాటికలో ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల్లోని చర్చిల్లో కూడా ఈస్టర్ వేడుకలు జరిగాయి. ఏసుప్రభువు శిలువపై మరణించిన రోజును గుడ్‌ఫ్రైడేగా భావిస్తారని.. తిరిగి లేచిన రోజైన తొలి ఆదివారాన్ని ఈస్టర్ పర్వదినంగా క్రైస్తవులు జరుపుకుంటారన్నారు. కాశీబుగ్గ పేల్లి విధి చర్చిలో పాస్టర్ రాజు, పెట్రోల్‌బంకు న్యూక్రిస్టియన్ చర్చిలో పాస్టర్ జాన్ అప్పారావు, పలాస చర్చిలో కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో భక్తులు తమ పితరులను జ్ఞాపకం చేసుకుంటూ సమాధులను సందర్శించి వాటిని అంకరించి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు పాల్ దేవాప్రసాద్, జాన్ బాబు, సుభాషణరావు, బి.ఐ.కుమార్, ఐజాక్, ప్రతాప్, ప్రభుదాస్ పాల్గొన్నారు. చినబడంలోని క్రిష్టియన్ ప్రెయర్ టెంపుల్‌లో బిసప్ బీఎస్‌వీఎస్ కుమార్, పాస్టర్ ఏసు ప్రవచనాలు బోధించి ఈస్టర్ వేడుకలు జరిపారు.

అంబేడ్కర్ ఆశయాలు ఆదర్శం కావాలి



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

కంచిలి: అంబేడ్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఇండియన్ డిఫెన్స్ అకాడమి సర్వీసెస్ (ఐడీఏఎస్) అధికారి పి.ఎస్.ఎన్.మూర్తి అన్నారు. పెద్దశ్రీరాంపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ, అంబేడ్కర్ జెండాలను ఆవిష్కరించారు. విగ్రహాన్ని గ్రామానికి చెందిన మాదిన వెంకటరమణమూర్తి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.అంబేడ్కర్ అశోక్, పలాస ఆర్డీవో తమరాల సీతారాంమూర్తి, రిటైర్డు ఐఏఎస్ అధికారి రుంకు అప్పారావు, చిత్తూరు జిల్లా కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ మర్రిపాటి హేమచంద్రరావు, రట్టి మాధవరావు, కొర్నాన ఉమాపతి, ఏఎంసీ అధ్యక్షుడు నూతలపాటి బాబూరావు, స్థానిక సర్పంచ్ బల్లెడ సుమన్, మాజీ సర్పంచ్ మాదిన రామారావు, తహసీల్దార్ ఎస్.హైమావతి, ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, ఎంఈవోలు ఎస్.శివరాంప్రసాద్, ధనుంజయ మజ్జి, మర్రిపాటి లక్ష్మణరావు, మర్రిపాటి ఆదినారాయణ, మర్రిపాటి తోటారావు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న సీనియర్ క్రీడాకారులు

కంచిలి: కత్తివరం గ్రామంలో ఉమా నీలకంఠేశ్వర క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. సీనియర్ క్రికెటర్లు టి.వి.రమణ, బి.శోభన్‌బాబులు బ్యాటింగ్, ఫీల్డింగ్‌లు చేసి పోటీలను ప్రారంభించారు. మొదటిరోజున నాలుగు మ్యాచ్‌లు జరిగాయి. పలాసపురం-కత్తివరం బీ జట్లు మధ్య జరిగిన పోటీలో పలాసపురం విజయం సాధించింది. ఆర్.బెలగాం-సోంపేట జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్.బెలగాం, మందస సరియాపల్లి-చిన్న శ్రీరాంపురం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మందస సరియాపల్లి, కంచిలి-సోంపేట టీంల మధ్య జరిగిన పోరులో సోంపేట విజయం సాధించాయి. టోర్నమెంట్‌లో పాల్గొనదల్చిన వారు 99498 26319, 95023 74046 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

ఎమ్మెల్సీ దువ్వాడ పరామర్శ



పెద్దతామరాపల్లిలో రామారావును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ

నందిగాం: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన, అనారోగ్యం బారినపడిన పలువురి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. లఖిదాసుపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న బొంగి మోహనరావును, పెద్దతామరాపల్లిలో తండ్రిని కోల్పోయిన ఉపసర్పంచ్ టొంప రామారావును, నందిగాంలో తల్లిని కోల్పోయిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అక్కురాడ లోకనాథంను, కాపుతెంబూరులో తండ్రిని కోల్పోయిన విశ్వేశ్వరరావును, పెద్దమ్మను కోల్పోయిన పార్టీ మండల సోషల్‌మీడియా కన్వీనర్ పోలాకి ఈశ్వర్‌ను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు యర్ర చక్రవర్తి, తమిరె ఫాల్గుణరావు, జడ్యాడ జయరాం ఉన్నారు.